క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పామూరు: మండలంలోని రావిగుంటపల్లె సచివాలయ పరిధిలోని భూమిరెడ్డిపల్లె, నిమ్మచెట్ల పల్లె, మార్కొండాపురం గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందని, అన్ని శాఖల అధికారులు, వలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

వలంటీర్లు నిబద్ధతతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సుకుమార్

వెలిగండ్ల: వలంటీర్లు నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లకు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వలంటీర్లు, గృహసారథులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. వలంటీర్ వ్యవస్థ బలంగా ఉండాలన్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు జవాబుదారీతనంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. నిర్లక్ష్యంగా పనిచేస్తే శాఖాపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, గంజి రవీంద్ర, వెంకటేశ్వర్లు, మారం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

గుడ్లూరు: వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు తమ ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి మారుతీరావు అన్నారు. మండలంలోని పెదలాటరఫిలో ఇంటింటా వైద్యం-ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మారుతీరావు మాట్లాడుతూ ఎండలు ధాటికి వృద్ధులు, చిన్నారులకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నందున వారిని ఇళ్లల్లో నుంచి బయటకు రాకుండా చూసుకోవాలన్నారు. హెల్త్‌క్లినిక్‌లలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటింటా వైద్యం కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి గృహాలకు వెళ్లి మారుతీరావు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

స్పందనను సద్వినియోగం చేసుకోండి



అర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్ మనోహర్

కందుకూరు అర్బన్: మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించే స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎస్. మనోహర్ కోరారు. మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఎస్. మనోహర్ అధ్యక్షతన సోమవారం స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్ద నుంచి మొత్తం 4 అర్జీలు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

బేళ్లలో అన్యపదార్థాలు లేకుండా చూసుకోవాలి

టంగుటూరు: అన్య పదార్థాలు లేని పొగాకు బేళ్లను వేలానికి తీసుకురావాలని టుబాకో బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు రైతులకు సూచించారు. స్థానిక వేలం కేంద్రాన్ని సోమవారం సందర్శించిన ఆయన రైతులతో సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ.. రైతులు పొగాకు బేళ్లల్లో వేడి, అన్యపదార్థాలు లేకుండా, గ్రేడ్ మిక్స్ లేకుండా చూసుకోవాలన్నారు. బయ్యర్లు మంచి ధర అందించి పొగాకు రైతులను ఆదుకోవాలని సూచించారు.

792 బేళ్ల కొనుగోలు

స్థానిక పొగాకు వేలం కేంద్రానికి సోమవారం కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 824 బేళ్లు తీసుకురాగా 792 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.200, కనిష్ట ధర రూ.168, సరాసరి ధర రూ.189.27 పలికింది. వేలంలో మొత్తం 15 మంది వ్యాపారులు పాల్గొన్నారు.



వేలాన్ని పరిశీలిస్తున్న ఆర్ఎం లక్ష్మణరావు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి



అంకభూపాలపురంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

వలేటివారిపాలెం: అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంకభూపాలపురం, రామచంద్రపురం గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందిన సంక్షేమ పథకాలు గురించి తెలియజేశారు. ఇంకా ఏమైనా పథకాలు అందకపోతే తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన సన్నపరెడ్డి ఆదమ్మ అనే వృద్ధురాలు పింఛన్ రావడం లేదని చెప్పగా..అధికారులు పిలిచి పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంకభూపాలపురం గ్రామానికి చెందిన పెగడ చిన్నమాల్యాద్రి తమ కుటుంబానికి చేయుత పథదకం రెండుసార్లు వచ్చిందని, మూడోసారి రాలేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. గ్రామానికి చెందని పెగడ సరస్వతి బజారులో కరెంట్ స్తంభాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పగా..విద్యుత్ శాఖాధికారులు పిలిచి వెంటనే స్తంభాలు వేసేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. రెండు గ్రామాల్లో సోమవారం 400 కుటుంబాల్లో తిరిగారు. అంకభూపాలపురం గ్రామంలో డ్రైనేజ్ సమస్య ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు రోజు గ్రామంలో పర్యటించి గ్రామాల్లో సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. గ్రామంలో డ్రైనేజీకి రూ.15 లక్షల ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ అధికారులకు సూచించారు. వలేటివారిపాలెం నుంచి అంకభూపాలపురం వరకు తారురోడ్డపై మరమ్మతుల కోసం రూ.15 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక పంపాలన్నారు. గ్రామంలో అక్రమాలకు గురైన చెరువు సర్వే చేయించి అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సుందరమ్మకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతి, తహశీల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ రఫీక్‌అహ్మద్, పంచాయతీరాజ్ ఏఈ గోపిచెంద్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ మధుబాబు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు వ్యవసాయ ఏఈ హేమంత్ భరత్ కుమార్, షమీర్‌బాషా, ఈఓఆర్‌డీ సుమంత్, ఎస్సై మహేంద్ర నాయక్, సర్పంచ్ పెగడ ఆదిలక్ష్మి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు, వ్యవసాయ సలహదారుడు అనుమోలు లక్ష్మీనరసింహం, కుంబాల కాంతికుమార్, వడ్లమూడి శ్రీనివాసరావు, ఇతర నేతలు పాల్గొన్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు

● ఎంపీడీఓ షేక్ జమీఉల్లా



జమీఉల్లాకు స్వాగతం పలుకుతున్న ఉద్యోగులు

సింగరాయకొండ: క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని ఎంపీడీఓ షేక్ జమీఉల్లా పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఒంగోలు డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని షటిల్ కోర్టులో నిర్వహిస్తున్న క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడారు. విధి నిర్వహణలో మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఉద్యోగులకు క్రీడోత్సవాలు ఆటవిడుపు లాంటివన్నారు.. అనంతరం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. ఈ నెల 20వ తేదీ వరకు షటిల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని, ఇక్కడ విజేతలు ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు ఒంగోలులో డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. సంఘ అధ్యక్షుడు షేక్ ఎం.సుబానీ, కార్యదర్శులు ఎస్.మారుతిబాబు, షేక్ సైదులు, డిజిటల్ అసిస్టెంట్ చక్రవర్తి, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

టంగుటూరు: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అగ్నిమాపక కేంద్రం అధికారి రమణారెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ, భాష్యం ప్రైవేట్ పాఠశాలలో అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదం సంభవించినపుడు భయపడకుండా మంటలు ఆర్పడానికి ప్రయత్నించాలని సూచించారు. విద్యుత్ తీగల వద్ద మంటలు వచ్చినప్పుడు నీళ్లు చల్లడం లాంటివి చేయరాదన్నారు. విద్యుత్ వైర్ల జాయింట్లు, గ్యాస్ సిలిండర్లను తరచూ గమనించాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు



వెలిగండ్లలో జగనన్నే మా భవిష్యత్‌లో సర్పంచ్ సురేష్‌బాబు



పీసీపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను అంటిస్తున్న నాయకులు



కనిగిరిలో పథకాల గురించి వివరిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

వెలిగండ్ల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని వెలిగండ్ల, కొట్టాలపల్లి, హుస్సేన్‌పురం, నర్సమాంబాపురం, మొగళ్లూరు, కొట్టాలపల్లి, రామలింగాపురం, మరపగుంట్ల, జిల్లపాలెం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను అతికించారు. నాలుగేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు టి.సురేష్‌బాబు, రామన భాస్కర్‌రెడ్డి, శ్యామల కృష్ణారెడ్డి, గజ్జల నాగేశ్వరరావు, దద్దాల మంజుభార్గవి, ఎంపీటీసీ సభ్యులు డి.జనార్దన్‌రెడ్డి, పి.స్వప్న, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ టి.నాని, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకుల రాజ్‌కుమార్, గజ్జల నాగేశ్వరరావు, కేలం అంకిరెడ్డి, గూడూరి వినోద్‌కుమార్, కేలం శేఖర్, మోపూరి కోటేశ్వరరావు, చిలకల నారాయణరెడ్డి, ఉండేల వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, దాదా సోమయ్య, ఎగిటి శ్రీను, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పీసీపల్లి: జగనన్న సంక్షేమ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎంపీపీ అత్యాల జనన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొర్రారెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని పెదచెర్లోపల్లి, పెదఅలవలపాడులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. 2024లో సీఎం జగన్‌తోనే మా ప్రయాణమని తమ మద్దతు తెలుపుతున్నారు. అనంతరం జగనన్న స్టిక్కర్లను ఇళ్లకు అంటించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలకమ్మ, దేవండ్ల కృష్ణ, భాస్కర్, తదితరులు ఉన్నారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువగిరి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అయ్యలూరి వారిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజాసంక్షేమం గురించి ఆలోచించే సీఎం జగన్ ప్రభుత్వం తాము పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎం పాలనపై సంతృప్తిగా ఉన్న ఇళ్లకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షులు బైరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు అటేలయ్య, నాయకులు దేవరాజు, పాలగుళ్ల వెంకటరెడ్డి, పాలగుల్ల నారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ముత్యాల తిరుమల రెడ్డి, గంట కొండారెడ్డి, పలుగుల్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో నేతలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ మండల అధ్యక్షుడు గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని కొండారెడ్డి పల్లిలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించారు. సంక్షేమం గురించి వివరించారు. కుటుంబ యజమానుల నుంచి వారి అభిప్రాయాలను సేకరించారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ కకుకురి దేవకరుణమ్మ, ఎంపీటీసీ రుద్రపాటి శోభ, పార్టీ కన్వీనర్లు కొండపురెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మద్ది తిరుపతయ్య, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతోంది. ప్రతి గ్రామంలో సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు.

లింగసముద్రం: అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. లింగసముద్రం సచివాలయం-1 పరిధి, చినపవని గ్రామాల్లో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని కన్వీనర్ పి.తిరపతిరెడ్డి, జేసీఎస్ కో ఆర్డినేటర్ వి.క్రిష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వలంటీర్లతో నిర్వహించారు. సర్పంచ్‌లు పులి పెద రాఘవులు, దామా సీతారామయ్య, పూరిమిట్ల శ్రీను, గంగోలు మాధవ, దామా పెద బ్రహ్మయ్య, దామా మాల్యాద్రి, సాధినేని మాల్యాద్రి పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో సోమవారం 1, 23, 28 వార్డుల్లో జేసీఎస్ కో ఆర్డినేటర్, సచివాలయం కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నేతలు ఇంటికి వెళ్లి పథకాలు వివరించారు. 14వ సచివాలయ పరిధిలో జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, కన్వీనర్ దారం మాల్యాద్రి, గోకరాజు రవి, మాధవ, మేడా మధు, మురళి, మల్లికార్జున, మాల్యాద్రి, మాల్లికార్జున, ప్రసాదు, సుబ్బారావు, నరసింహ, వెంకటేశ్వర్లు, సన్నీ, శివకుమార్‌యాదవ్, గణేశం గంగిరెడ్డి పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి అన్నారు. పట్టణంలోని 1వ వార్డు కాశీపురంలో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీను, శ్రీరామ సతీష్, జానీ, కంటు గురవయ్య, ఈర్ల శ్రీను, పుట్టా మణికంఠ, రమేష్, మోటు కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. 18వ వార్డులో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చెంచులు, పండ్ల ఖాదర్‌లు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. 6వ వార్డులోని మాచవరంలో కౌన్సిలర్ పోతిరెడ్డి రాజారెడ్డి, కన్వీనర్లు, గృహ సారథులు, 2వ వార్డులో జేసీఎస్ టౌన్ కన్వీనర్, కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కన్వీనర్లు ఎస్‌కే షరీఫ్, కే వెంకటేశ్వర్లు, హరికృష్ణా, సావిత్రి, అబ్దుల్, రమేష్, 7వ వార్డులో కౌన్సిలర్ తమ్మినేని సుజాతరెడ్డి, కన్వీనర్లు కృష్ణారెడ్డి, శ్రీహరిరడ్డి, దశరథ, 5వ వార్డులో కౌన్సిలర్ దేవరాజ్, బొట్టు శ్రీను, 14వ వార్డులో కౌన్సిలర్ దేవకి సత్యావతి తదితరులు పర్యటించారు. చల్లగిరిగిల్ల, నందనమారెళ్ల గ్రామాల్లో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, ఇతర నేతలు ఇంటింటికీ తిరిగి పథకాల గురించి వివరించారు.



అయ్యలూరివారిపల్లిలో పథకాలు వివరిస్తున్న నేతలు



స్వర్ణాజీపురంలో పాల్గొన్న నేతలు



కొండారెడ్డిపల్లిలో పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న నేతలు

19న ఇఫ్తార్ విందు



ముస్లిం నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: రంజాన్ నెల పురస్కరించుకుని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఈ నెల 19న కనిగిరిలో ఇఫ్తార్ విందు జరగనుంది. ఈ మేరకు స్థానిక వైఎస్సార్ భవన్‌లో పార్టీ ముస్లిం నాయకులతో ఇఫ్తార్ ఏర్పాట్లపై సోమవారం సమీక్షా నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో అధిక సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అన్ని మసీదుల్లోని ముస్లిం పెద్దలకు సమాచారాన్ని ఇవ్వాలని చైర్మన్ అబ్దుల్ గఫార్‌కు తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలానీ, కౌన్సిలర్ షఫీ ఆజాద్, మాజీ కౌన్సిలర్లు ఎస్‌కే ఫయాజ్, ఎస్‌కే జానీ, ఎస్‌కే షరీఫ్, డాక్టర్ రసూల్, పార్టీ ముస్లిం నాయకులు మీరావలి, పండ్ల ఖాదర్, నాగూర్ వలి, రహిమాన్, మన్సూర్ ఉన్నారు.

కూలీలకు సదుపాయాలు కల్పించాలి

పీసీపల్లి: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గుదేవారిపాలెంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రూ. 600లు రోజువారి వేతనం, పని ప్రదేశంలో మజ్జిగ, ప్రతి జాబ్ కార్డుకు 200 రోజులు పని కల్పించాలని కోరారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుబ్బయ్య

పొన్నలూరు: చదువుకు పేదరికం అడ్డుకాదని విద్యతోనే ప్రతి వ్యక్తికి ఉజ్వల భవిష్యత్ ఏర్పడుతుందని ఒంగోలు అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బయ్య మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పాఠశాల దశ నుంచే లక్ష్యంతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ వసతులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోని బాగా చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో ఎంఈఓ రవిచంద్రబాబు, హెచ్‌ఎంలు పి.మాధవరావు, బి వెంకట్రావు, కొండపి విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

పామూరు: భూసార పరీక్షల ఆవశ్యకతను రైతులు గుర్తెరగాలని ఏడీఏ ఈవీ రమణ అన్నారు. స్థానిక 4వ ఆర్బీకే కేంద్రంలో సోమవారం ఏఓ కంచంద రాధ అధ్యక్షతన మండలంలోని 19 ఆర్బీకేల పరిధిలోని వీఏఏలకు భూసార పరీక్షలపై శిక్షణ నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ మొక్కలకు కావాల్సిన పోషకాలను అందిస్తూ మొక్కల పెరుగుదలకు, దిగుబడిని అందించడంలో భూమి ప్రధాన పాత్రవహిస్తుందన్నారు. ఈ సందర్భంగా మట్టినమూనా సేకరణపై శిక్షణ ఇచ్చారు.

23న ప్రవేశ పరీక్ష

లింగసముద్రం: మండలంలోని పెదపవనిలో డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి ఈ నెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కె.స్నేహలత తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్మీడియెట్‌కి మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలని కోరారు.